సుస్థిర భవితకు ఆధారం... శిశువికాసం

టెట్ ప్రత్యేకం
సైకాలజీ

వికాస నియమాలు- వాటి విద్య అనుప్రయుక్తం

- వికాసం చాలా విస్తృతమైనది. దీనిలో అనేక అంశాలు ఉంటాయని తెలుసుకున్నాం. అయితే శిశువులో వికాసం ఎలా జరుగుతుంది అనే అంశంపై మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు చేశారు
- ఈ పరిశోధనల ప్రకారం వివిధ రకాల వికాసాలు తప్పనిసరిగా కొన్ని నియమాలు అనుసరించి జరుగుతాయి. అవి

వికాస నియమం: వికాసం క్రమానుగతమైనది/ కచ్చితమైన నమూనాను అవలంబిస్తుంది

వివరణ: వికాసం ఒక క్రమపద్ధతిలో, వరుసక్రమంలో జరుగుతుంది. ఈ నియమం ప్రకారం భాషా బోధనలో శ్రవణం, భాషణ, పఠనం, లేఖనం అనేవి క్రమంగా నేర్పించడం జరుగుతుంది

ఉదాహరణలు: శిశువులో భాషా వికాసం మొదట ముద్దు పలుకులతో ప్రారంభమై తర్వాత మాటలు, సంభాషణలు కొనసాగించడం. శిశువులో అంకెల భావన ఏర్పడిన తర్వాతనే సంకలనం, వ్యవకలనం, గుణకారం, భాగహారం వంటి ప్రక్రియలు తెలుసుకోవడం

వికాస నియమం: వికాసంలో వైయుక్తిక భేదాలు ఉంటాయి

వివరణ: వికాసం అందరిలో ఒకే వేగంతో కొనసాగదు. కొంతమంది పిల్లలు తొందరగా నేర్చుకుంటారు. మరికొంతమంది ఎక్కువ సమయం తీసుకుంటారు. ఈ నియమం ప్రకారం ఉపధ్యాయులు, అందరికీ ఒకే విధంగా కాకుండా, వైయక్తిక భేదాలకనుగుణంగా బోధించాలని తెలుపుతుంది.

ఉదాహరణలు: 5వ తరగతి చదువుతున్న కవల పిల్లలిద్దరికీ సమానంగా మార్కులు రాకపోవడం. తరగతిలో సగటు విద్యార్థులు, సగటు కంటే ఎక్కువ సగటు కంటే తక్కువ ప్రజ్ఞ కలిగిన విద్యార్థులు ఉండటం.

3. **వికాస నియమం:** వికాసం సులభ అంశాల నుంచి కష్టమైన అంశాలకు, సాధారణ అంశాల నుంచి నిర్దిష్ట అంశాలకు సంభవిస్తుంది.

వివరణ: శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ, నైతిక వికాసాల్లో ఏ వికాసాంశమైన సులభ/సాధారణ అంశాల నుంచి జటిల/నిర్దిష్ట అంశాలకు సంభవిస్తుంది. ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయులు సులభ అంశాలతో ప్రారంభించి, కఠిన స్థాయిని పెంచే విధంగా తరగతిలో పాఠ్యాంశాలు, పాఠ్యబోధన ఉండాలి

ఉదాహరణలు: శిశువు కూర్చోవడం, నిలబడటం, నడవటం వంటి తేలిక పనుల నుంచి మెట్లెక్కడం, సైకిల్ తొక్కడం వంటి జటిలమైన పనులు చేస్తారు

- శిశువు మొదట ఆడవాళ్లందరినీ అమ్మా అని పిలిచి తర్వాత ఈ పదాన్ని తన తల్లికి మాత్రమే ఉపయోగించడం. ఆడవాళ్లందరినీ అమ్మా అని పిలవడం– సాధారణ అంశం అయితే తన తల్లిని అమ్మా అని పిలవడం – నిర్దిష్ట అంశం

4. **వికాస నియమం:** వికాసం అన్ని దశల్లో ఒకే విధంగా ఉండదు, అసమాన వికాస సూత్రం

వివరణ: వికాసం జీవిత పర్యంతం జరిగే ప్రక్రియ అయితే ఒక దశలో నెమ్మదిగా మరో దశలో వేగంగా సంభవిస్తుంది. ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులు ప్రతి దశలో ఒకే రకంగా విద్యాసాధన కనబరచరని తెలుసుకొని సరైన మార్గదర్శకత్వ అందివ్వాలి.

ఉదాహరణలు: శైశవంలో, బాల్యంలో జరిగే శారీరక పెరుగుదల ఇతర దశల్లో జరగదు. క్రికెట్‌లో ఆటగాళ్లు కెరీర్ ప్రారంభంలో రాణించినట్లుగా కెరీర్ చివరలో రాణించలేకపోవడం. శైశవ దశలో శారీరక వికాసం ఎక్కువగాను, మానసిక వికాసం తక్కువగా ఉంటుంది.

5. **వికాస నియమం:** వికాసం 2 నిర్దేశక పోకడల్లో ఉండవచ్చు/వికాసం కచ్చితమైన దిశగా సాగుతుంది. శిశువు ముందుగా తలను నిలపడం– నడుమును నిలిపి కూర్చోవడం. పాదాలపై నడవడం – శిరోపాద ధోరణి. శిశువు ముందుగా పెద్ద కండరాలపై అదుపు – చిన్న కండరాలపై అదుపు – కేంద్ర ఉపరిసర ధోరణి

వివరణ: వికాసం వివిధ మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రకారం 2 దశల్లో సంభవిస్తుంది. అవి
1. శిరోపాదాభిముఖ వికాసం
2. సమీప దూరస్థ వికాసం

- ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో వికాసం ఈ రెండు మార్గాల ద్వారా జరుగుతుందని తెలుసుకోగలుగుతారు.

ఉదాహరణలు: శిశువులో వికాసం అనుద్దైర్ఘ్యంగా, శిశువు శిరస్సు నుంచి ప్రారంభమై పాదాభిముఖంగా జరగడాన్ని శిరోపాదాభిముఖ వికాసం/ శిరోపాద ధోరణి అంటారు. శిశువు మొదట తలపైన, వెన్నుపాము, చేతులపైన, ఆ తర్వాత కాళ్ల మీద క్రమంగా ఆధీనం సంపాదించడం.

2. శిశువులో వికాసం శరీరం మధ్య భాగాన ప్రారంభమై వెలుపల దూరంగా ఉన్న భాగాలకు విస్తరించడాన్ని సమీప దూరస్థ వికాసం/ కేంద్ర ఉపరిసర ధోరణి అంటారు. శిశువు ఏదైనా ఒక వస్తువును అందుకునేందుకు భుజాలు, మోచేతులు ఉపయోగించిన తర్వాతనే మణికట్టును, చేతి వేళ్లను ఉపయోగిస్తారు.

6. **వికాస నియమం:** వికాసం అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది/నిరంతరం గతిశీలమైనది. అవిరళ ప్రక్రియ.

నోట్ : శిశువు పురిటి గది నుంచి స్మశానం వరకు అనే వాక్యాన్ని ఈ నియమం సమర్థిస్తుంది.

వివరణ: తల్లిగర్భంలో ఫలదీకరణం చెందిన నాటి నుంచి, వ్యక్తి చనిపోయే వరకు విరామం లేకుండా వికాసం నిరంతరంగా కొనసాగుతుంది. ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయులు, తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకునే పాఠ్యాంశాల పట్ల ప్రావీణ్యత నైపుణ్యాలను పెంపొందించే వాటిని నిజజీవిత అనుభవాలుగా మార్పు చెందించాలి.

ఉదాహరణలు: 1. 80 ఏళ్ల వయస్సులో కూడా వ్యక్తి టైప్ నేర్చుకోవడం.
2. మానసిక వికాసం, భాషా వికాసం వ్యక్తిలో జీవితాంతం కొనసాగడం.

7. **వికాస నియమం:** వికాసం ఒక సంచిత ప్రక్రియ/సర్వశక్తుల సమ్మేళనం 'సంచితం అంటే కూడబెట్టుకోవడం'

వివరణ: ఒక వ్యక్తి శారీరక మార్పులైనా, మానసిక మార్పులైనా ఒక్కసారిగా సంభవించక, గతంలో ఏర్పడిన మార్పుల ఆధారంగా కొత్త మార్పుల చేర్పుతో జరుగుతుంది. వికాసాలకు కారణమైన ఎన్నో ప్రక్రియలు శిశువులో అంతర్గతంగా జరుగుతూ, హఠాత్తుగా ఒక రోజు బయటికి కనిపిస్తాయి. ఈ ప్రక్రియనే సంచితం అంటారు. ఈ నియమం ఆధారంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులోని బేసిక్స్ మీద పట్టు వచ్చేలా చేస్తే సబ్జెక్టుపై ప్రావీణ్యత పొందుతారు.

ఉదాహరణలు: వర్ణమాల నేర్చుకున్న విద్యార్థి వాటి ఆధారంగా గుణింతాలు, గుణింతాల ఆధారంగా పదాలు, వాటి ఆధారంగా వాక్యాలు రాయగలగడం.
2. శిశువుకు దంతాలు రాత్రికి రాత్రే వచ్చినట్లు అనిపించడం
3. శిశువు అమ్మ అనే పదం హఠాత్తుగా పలకడం
4. శిశువు అత్త అనే పదం ఆధారంగా నత్త అనే పదాన్ని నేర్చుకోవడం

నోట్: ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో తర్వాత అనే అర్థంలో వాక్యం ఉంటే క్రమానుగతం. ఆధారంగా అనే అర్థంలో వాక్యం ఉంటే అది సంచితం అని అంటారు.

8. **వికాస నియమం:** వికాసం ఒక పరస్పర చర్య/ వికాసం అనువంశికత పరిసరాలపై ఆధారపడుతుంది.

వివరణ: అనువంశికత, పరిసరాల ఉత్పత్తే మానవుడు. కాబట్టి ఈ రెండింటి పరస్పర చర్యల ప్రభావం వల్ల వ్యక్తిలో పెరుగుదల, వికాసం, మూర్తిమత్వం నిర్మాణం జరుగుతుంది. ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయులు, విద్యార్థులు అనువంశికంగా పొందిన సామర్థ్యాలను గుర్తించి వాటికి సరైన శిక్షణను అందిస్తే వారు ఆయా రంగాల్లో రాణించగలరు.

ఉదాహరణలు:
1. శిశువుకు తన తల్లిదండ్రుల నుంచి మంచి గాత్రం లభిస్తే, దానికి సరైన శిక్షణ, ప్రోత్సాహం తోడైతే మంచి గాయకుడిగా ఎదుగుతాడు.
2. సచిన్‌లో క్రికెట్ ఆడే అంతర్గత కౌశలానికి అన్న, తండ్రి రూపంలో మంచి బాహ్య ప్రోత్సాహం తోడై అద్భుతమైన బ్యాట్స్‌మెన్‌గా తయారవడం
3. నిపుణుల వద్ద శిక్షణ తీసుకోవడం

9. **వికాస నియమం:** వివిధ వికాసాలు పరస్పర సంబంధంగా కొనసాగుతాయి. వికాసం ఏకీకృత మొత్తం

వివరణ: వ్యక్తిలో శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక, నైతిక వికాసాలు ఒకదానితో ఒకటి సంబంధాన్ని కలిగి, ఇక దానిమీద మరొకటి ఆధారపడతాయి. ఒక రంగంలో జరిగే వికాసం మరో రంగంలోని వికాసాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయులు 'దృఢమైన శరీరంలోనే దృఢమైన మనస్సు' ఉంటుందని గ్రహిస్తారు.

ఉదాహరణలు: మానసిక వికాసం సరిగా లేని వ్యక్తిలో సాంఘిక, నైతిక వికాసాలు కూడా సరిగా ఉండవు. ఆరోగ్యవంతుడైన వ్యక్తిలో మానసిక ఆరోగ్యం కూడా ఉండి, అతను ఉద్రేకపరంగా, మూర్తిమత్వ పరంగా, ప్రవర్తనా పరంగా స్థిరంగా ఉంటారు. సమగ్ర మూర్తిమత్వం, గెస్టాల్ట్ థియరీ, పొగడటం వల్ల రవి బాగా చదవడం.

10. **వికాస నియమం:** వికాసాన్ని ప్రాగుక్తీకరించవచ్చు/ అంచనా వేయవచ్చు.

వివరణ: తొలి దశల్లోని శిశువు పెరుగుదల, వికాసాలను బట్టి రాబోయే దశల్లో ఎలా ఉంటాడో ఊహించవచ్చు. చిన్నతనంలో ప్రజ్ఞాలబ్ధి ఎలా ఉంటుందో చెప్పవచ్చు. ఈ నియమం ప్రకారం ఉపాధ్యాయుడు విద్యార్థుల్లోని సామర్థ్యాలను గమనించి భవిష్యత్తులో ఆయారంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందివ్వాలి.

ఉదాహరణలు: రెండేళ్ల వయస్సులో పిల్లవాడి ఎత్తు ఆధారంగా 20 సంవత్సరాల వయస్సులో ఎంత ఎత్తు ఎదుగుతాడో అంచనా వేయవచ్చు. చిన్నతనంలో అత్యంత తెలివితేటలు కలిగిన శిశువు భవిష్యత్తులో మంచి ప్రతిభావంతుడు అవుతాడని ఊహించవచ్చు. రవికి యూనిట్ టెస్ట్ మార్క్స్ ఆధారంగా సంవత్సరాంత ర్యాంక్ అంచనా వేయడం.

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

ప్రాక్టీస్ బిట్స్

1. **వికాసానికి కారణమైన ఎన్నో ప్రక్రియలు శిశువులో అంతర్గతంగా జరుగుతూ ఉండి హఠాత్తుగా ఒక రోజు బయటికి కనిపిస్తాయి. ఇందులోని వికాస సూత్రం ఏది?**
1) వికాసం సర్వశక్తుల సమ్మేళనం
2) వికాసం సాధారణ దిశ నుంచి నిర్దిష్ట దిశగా సాగుతుంది
3) వికాసం ఒక కచ్చితమైన దిశగా సాగుతుంది
4) వికాసం ఒక పరస్పర చర్య

2. **కింది వాటిలో వికాసం గురించి సరికాని ప్రవచనం?**
1) క్రమానుగత పద్ధతిలో జరుగుతుంది
2) వైయక్తిక భేదాలుంటాయి
3) అన్ని దేశాల్లో ఒకే విధంగా ఉంటుంది
4) సంచిత ప్రక్రియ

3. **వికలాంగుడైన విద్యార్థి తరచూ ఒంటరిగా ఉంటూ, అందరిపై ఎక్కువగా కోపాన్ని చూపిస్తూ, పరీక్షల్లో కూడా తక్కువ మార్కులు సాధిస్తుంటే ఆ విద్యార్థి ఏ వికాసం నియమానికి చెందుతాడు?**
1) వికాసం సంచిత ప్రక్రియ
2) వికాసం క్రమానుగతమైనది
3) వికాసంలో వ్యక్తిగత భేదాలుంటాయి
4) వికాసం ఏకీకృత మొత్తం

4. **ఒక వ్యక్తిలో జ్ఞానం ఆధారంగా అవగాహన, అవగాహన ఆధారంగా వినియోగం, వినియోగం ఆధారంగా విశ్లేషణం, విశ్లేషణం ఆధారంగా సంశ్లేషణ, సంశ్లేషణ ఆధారంగా మూల్యాంకనం ఏర్పడుతుంది – అనే వాక్యం ఏ వికాస నియమాన్ని సమర్థిస్తుంది?**
1) వికాసం క్రమానుగతమైనది
2) వికాసం సంచితమైనది
3) వికాసం ఏకీకృత మొత్తం
4) వికాసం అవిచ్ఛిన్నమైనది

5. **శారీరక వికాసం– మానసిక వికాసాన్ని, మానసిక వికాసం–ఉద్వేగ వికాసాన్ని, ఉద్వేగ వికాసం–నైతిక వికాసాన్ని, నైతిక వికాసం–సాంఘిక వికాసాన్ని పరస్పరం ప్రభావితం చేసుకుంటాయి. ఈ విషయాన్ని సమర్థించే వికాస నియమం ఏది?**
1) వికాసం ఏకీకృతమైనది
2) వికాసం క్రమానుగతమైనది
3) వికాసం సంచితమైనది
4) వికాసం అవిచ్ఛిన్నమైనది

6. **కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1) శిశువు సంకలనం తరువాత వ్యవకలనం, తరువాత గుణకారం, తర్వాత భాగాహారం నేర్చుకోవడం, క్రమానుగతం
2) శిశువు సంకలనం ఆధారంగా గుణకారం, వ్యవకలనం ఆధారంగా భాగాహారం నేర్చుకోవడం–సంచితం
3) శిశువులో భాషా వికాసం నిరంతరం జరగడం – విచ్ఛిన్నం
4) వివిధ రకాల వికాసాలు విడివిడిగా కాకుండా కలిసి పనిచేయడం – ఏకీకృతం

7. **కింది వాటిలో వికాస సూత్రాల అధ్యయనం వల్ల ఉపాధ్యాయుడు అంచనా వేయలేనిది?**
1) పిల్లల్లోని వైయక్తిక భేదాలు
2) పిల్లల సాంఘిక, ఆర్థిక పరిస్థితులు
3) పిల్లల సామర్థ్యాలు
4) పిల్లల అభ్యసన సంసిద్ధత

8. **ఎగిరేవన్నీ పక్షులే అని మొదట తెలుసుకున్న శిశువు తర్వాత ఆస్ట్రిచ్ అనేది పక్షి అయినా ఎగరదు అని తెలుసుకున్నాడు. ఇది ఏ వికాస నియమాన్ని సూచిస్తుంది?**
1) వికాసం సులభం నుంచి జటిలం వైపు దారితీస్తుంది
2) వికాసం జటిలం నుంచి సులభం వైపు దారితీస్తుంది
3) వికాసం సాధారణం నుంచి నిర్దిష్టం వైపు దారితీస్తుంది
4) వికాసం నిర్దిష్టం నుంచి సాధారణం వైపు దారితీస్తుంది

జవాబులు

1.1	2.3	3.4	4.2
5.1	6.3	7.2	8.3

విద్య, ఉద్యోగ సమాచారం

ఎస్ఎస్‌సీ సీజీఎల్ -2025

కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి నిర్వహించే సీజీఎల్ -2025 నోటిఫికేషన్‌ను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) విడుదల చేసింది.

- ఎస్ఎస్‌సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (సీజీఎల్)–2025
- **మొత్తం ఖాళీలు:** 14,582
- **పోస్టులు:** ఏఎస్‌వో, అసిస్టెంట్, ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, ఆడిటర్, అకౌంటెంట్, డివిజనల్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 4
- **వెబ్‌సైట్:** https://ssc.gov.in

సీఎస్ఐఆర్‌లో...

సీఎస్ఐఆర్- స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ సెంటర్ (ఎస్ఈఆర్‌సీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** జూనియర్ స్టెనోగ్రాఫర్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:** https://serc.res.in

ఎయిమ్స్‌లో...

నాగపూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** జూనియర్ రెసిడెంట్ (నాన్ అకడమిక్)
- అర్హతలు, ఎంపిక, దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://aiimsnagpur.edu.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- పోటీ పరీక్షలు: జనరల్ స్టడీస్, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గాంధీ 'ది డాక్ట్రిన్ ఆఫ్ ది స్వార్డ్'లో ఏమి సూచించారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **చైనా 2030 నాటికి నిర్మించనున్న ప్రపంచంలోని మొట్టమొదటి హైబ్రిడ్ ఫ్యూషన్–ఫిషన్ న్యూక్లియర్ ప్లాంట్ పేరు?**
1) డ్రాగన్ ఫ్యూయల్ ప్రాజెక్ట్
2) షింగ్‌హువో 3) తైషాన్ రియాక్టర్
4) వాషాన్ హైబ్రిడ్ ప్లాంట్

2. **ఫ్యూషన్–ఫిషన్ హైబ్రిడ్ రియాక్టర్‌లో 'Q' ఫ్యాక్టర్ అంటే ఏమిటి?**
1) ఉష్ణోగ్రతకు నిష్పత్తి
2) న్యూట్రాన్ ఉత్పత్తికి నిష్పత్తి
3) ఉష్ణతరం కోసం వినియోగించిన శక్తికి ఉత్పత్తి అయిన శక్తి నిష్పత్తి
4) అణు రియాక్షన్ వేగానికి నిష్పత్తి

3. **హైబ్రిడ్ అణు రియాక్టర్ ఉపయోగించే ఫెర్టైల్ పదార్థాల్లో కింది వాటిలో ఒకటి?**
1) ప్లూటోనియం– 239
2) డ్యూటీరియం
3) యురేనియం– 238
4) హీలియం

4. **అసోంలో వరదల ప్రధాన కారణాల్లో ఒకటి?**
1) నదుల మోస్తరు ప్రవాహం
2) అధిక ఎలివేషన్
3) బ్రహ్మపుత్ర, బరాక్ నదుల అస్థిరత
4) హిమాలయాల లోతైన నదీ ఉపనదులు

5. **భారత్ నిర్మించనున్న మొట్టమొదటి స్వదేశీ పోలార్ లిసెర్చ్ వెజిల్ (పీఆర్‌వీ) కోసం ఒప్పందం చేసుకున్న విదేశీ సంస్థ?**
1) నోర్డిక్ నేవల్ టెక్నాలజీస్
2) కోంగ్స్‌బెర్గ్, నార్వే
3) బోఫోర్స్ ఏబీ
4) ఎయిర్‌బస్ మెరైన్

6. **లడఖ్‌లో స్థానిక ఉద్యోగాలకు కేంద్రం ఎంత శాతం రిజర్వేషన్ ప్రకటించింది?**
1) 75 శాతం 2) 50 శాతం
3) 85 శాతం 4) 100 శాతం

7. **భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి యూనియన్ టెరిటరీలకు నిబంధనలు రూపొందించవచ్చు?**
1) ఆర్టికల్ 244 2) ఆర్టికల్ 246
3) ఆర్టికల్ 240 4) ఆర్టికల్ 370

8. **సుప్రీంకోర్టును అవమానించడానికి (Contempt of Court) సంబంధించి రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం శిక్ష విధించవచ్చు?**
1) ఆర్టికల్ 14 2) ఆర్టికల్ 129
3) ఆర్టికల్ 326 4) ఆర్టికల్ 370

9. **బ్రహ్మపుత్ర నదీ ప్రాంతం తరచుగా వరదల బారినపడటానికి కారణం?**
1) తక్కువ వర్షపాతం 2) అధిక ఉష్ణోగ్రత
3) డెరనేజ్ కంజెషన్, తక్కువ ప్రవాహ సామర్థ్యం
4) తక్కువ జనాభా

10. **భారత ప్రభుత్వం సాగర్, మహాసాగర్ విధానాలు ఏ రంగానికి సంబంధించినవి?**
1) వ్యవసాయం
2) అంతరిక్ష పరిశోధన
3) మత్స్య పరిశ్రమ
4) సముద్ర, సముద్రానున సురక్షిత అభివృద్ధికి

11. **లెథల్ అటానమస్ వెపన్స్ (ఎల్ఏడబ్ల్యూ)కు సంబంధించి ప్రధాన నైతిక ఆందోళన?**
1) అధిక తయారీ ఖర్చులు
2) ఉపగ్రహ మార్గనిర్దేశక లోపం
3) జీవన–మరణ నిర్ణయాలను యంత్రాలకు అప్పగించడం
4) జీవాష్మ ఇంధనాలపై ఆధారపడటం

12. **దేశంలో తొలి వేరియబుల్ స్పీడ్ పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ (వీఎస్‌పీఎస్‌పీ)ను ఉత్తరాఖండ్‌లో ప్రారంభించామని ప్రకటించిన సంస్థ?**
1) బీహెచ్ఈఎల్ 2) ఎన్‌హెచ్‌పీసీ
3) టీహెచ్‌డీసీఐఎల్ 4) ఎన్‌టీపీసీ

13. **పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ (పీఎస్‌పీ) ఆపరేషన్ ఏ భౌతిక సూత్రం ఆధారంగా పని చేస్తుంది?**
1) ఎలక్ట్రోమాగ్నెటిక్ ఇండక్షన్
2) గురుత్వాకర్షణ సామర్థ్య శక్తి
3) తాపన శాస్త్రం 4) కాపిల్లరీ యాక్షన్

14. **2025లో రామ్‌సర్ జాబితాలో చేరిన రాజస్థాన్‌లోని రెండు చిత్తడి నేలలు ఏవి?**
1) సాంబార్, కియోలాడియో
2) భితర్‌కనిక, నల్సరోవర్
3) ఖీచన్, మెనార్ 4) చిలికా, అష్టముడి

15. **భారత్‌లో జనగణనను నిర్వహించేందుకు రాజ్యాధికార ప్రాతిపదిక ఏది?**
1) ఆర్టికల్ 343 2) ఆర్టికల్ 326
3) ఆర్టికల్ 246 (యూనియన్ లిస్ట్ ఎంట్రీ 69)
4) ఆర్టికల్ 370

16. **క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రోపవర్ వ్యవస్థ అంటే ఏమిటి?**
1) సముద్ర జలాన్ని ఉపయోగిస్తుంది
2) నిరంతరం నదితో అనుసంధానమవుతుంది
3) సహజ ప్రవాహ జలాలతో నిరంతరం సంబంధం ఉండదు
4) విద్యుత్తు ఉత్పత్త చేయదు

17. **2025 వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డే థీమ్?**
1) గ్రీన్‌కు వెళ్లండి, శుభ్రంగా ఉంచండి
2) చిత్తడి నేలలను రక్షించండి
3) పరిసరాలను పునరుద్ధరించండి
4) ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించండి

18. **భారత ఎన్నికల సంఘం ప్రారంభించిన ECINET యాప్ ప్రధాన ప్రయోజనం ఏమిటి?**
1) అభ్యర్థుల నామినేషన్ దాఖలు
2) తక్షణ ఓటింగ్ శాతం నివేదిక
3) ఆన్‌లైన్ ఓటింగ్
4) ఓటర్ ఐడీ కార్డ్ జనరేషన్

19. **ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీల కార్యకలాపాలను సమన్వయపరిచే వ్యవస్థ ఏది?**
1) ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ
2) ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి
3) ఈసీఓఎస్ఓసీ
4) యునెస్కో

20. **ఎల్ఏడబ్ల్యూఎస్ లో ఆటోమేషన్ బయాస్ అంటే ఏమిటి?**
1) యంత్రాలు మానవ తప్పులను సవరించడంలో సమర్థవంతంగా ఉండటం
2) యంత్ర నిర్ణయాలపై మానవులుగా ఆధారపడటం
3) యంత్రాలకు తప్పుగా డేటా ఇవ్వడం
4) అటానమస్ డ్రోన్లలో ప్రోగ్రామింగ్ లోపాలు

21. **గాంధీ 'ది డాక్ట్రిన్ ఆఫ్ ది స్వార్డ్' వ్యాసంలో ఏమి సూచించారు?**
1) శాంతియుతంగా సహించడం
2) స్థిరంగా ఉండటం
3) ధైర్యం లేకపోతే హింసను ఎంచుకోవడం
4) నిబంధనలు పాటించడం

22. **భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లక్ష్యం?**
1) జలసేవ విస్తరణ
2) క్రాస్ బోర్డర్ టెర్రరిజం నివారణ
3) వాయు పరిశ్రమ అభివృద్ధి
4) అంతరిక్ష పరిశోధన

23. **భారత భద్రతా మౌలిక సూత్రాల్లో కానిది?**
1) నిర్ణయాత్మక ప్రతీకారం
2) అణు బెదిరింపులకు సహనంగా ఉండటం
3) ఉగ్రవాదులు, వారి మద్దతుదారుల మధ్య తేడా లేకపోవడం
4) క్రాస్ బోర్డర్ దాడులకు సహాయం చేయడం

24. **భారత్‌జెన్ సమ్మిట్ ప్రధాన లక్ష్యం?**
1) రక్షణ రంగంలో సైబర్ హ్యాకింగ్
2) భారతీయ భాషల కోసం జనరేటివ్ ఏఐ అభివృద్ధి
3) ఉపగ్రహ ప్రయోగాల సమీక్ష
4) వాణిజ్య బోర్డుల సమ్మేళనం

25. **భారత్‌జెన్ కోసం ఉపయోగిస్తున్న మల్టీమోడల్ ఎల్ఎల్‌డబ్ల్యూ ల క్షణం?**
1) కేవలం టెక్స్ట్ ఆధారిత మోడల్
2) వాయిస్ డేటా మాత్రమే
3) టెక్స్ట్, ఆడియో, వీడియో, ఇమేజ్‌ల కలయికతో శిక్షణ
4) వర్క్‌షీట్ ఆధారిత సిస్టమ్

26. **డిజి యాత్ర యాప్ ముఖ్యంగా ఏ రంగంలో ఉపయోగపడుతుంది?**
1) విద్య 2) వ్యవసాయం
3) విమానయానం 4) రవాణా

27. **ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతంలో జపాన్ షిప్ బిల్డింగ్‌లో పెట్టుబడి పెట్టనుంది?**
1) విశాఖపట్నం 2) కాకినాడ
3) నెల్లూరు 4) కాకతీయ రవాణా కేంద్రం

28. **లోథాల్ (గుజరాత్)లో రూపొందించనున్న మ్యూజియం పేరు?**
1) నేషనల్ సైన్స్ మ్యూజియం
2) నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ మ్యూజియం
3) ఇండియన్ కల్చరల్ మ్యూజియం
4) సాంకేతిక ఆవిష్కరణ కేంద్రం

29. **ఎస్‌పీఎంఈపీసీఐ పథకం ప్రకారం కనీస పెట్టుబడి ఎంత ఉండాలి?**
1) రూ. 1000 కోట్లు 2) రూ. 2500 కోట్లు
3) రూ. 4150 కోట్లు 4) రూ. 10,000 కోట్లు

30. **2024లో ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఇండియా ఏఐ మిషన్ ప్రధాన లక్ష్యం?**
1) భారత్‌లో హార్డ్‌వేర్ తయారీని ప్రోత్సహించడం
2) ప్రపంచ ఏఐ ఎగుమతి వేదికను అభివృద్ధి చేయడం
3) ఏఐ కంప్యూటింగ్‌ను ప్రజలకు అందుబాటు లో ఉంచి దేశీయ ఆవిష్కరణను ప్రోత్సహించడం
4) పాశ్చాత్య దేశాల నుంచి ఉత్తమ ఏఐ మోడల్స్‌ను దిగుమతి చేసుకోవడం

31. **యునెస్కో, డబ్ల్యూఎంవో సంయుక్తంగా హిమనదాల పరిరక్షణమైన అంతర్జాతీయ సదస్సు ఎక్కడ నిర్వహించారు?**
1) భారత్ 2) స్విట్జర్లాండ్
3) తజికిస్థాన్ 4) భూటాన్

32. **ఇస్రో ప్రచురించిన ల్యాండ్‌స్లైడ్ అట్లాస్ ఆఫ్ ఇండియా ప్రకారం భారత్‌లో అత్యధిక శాతం భూస్కలనాలు జరిగే ప్రాంతం?**
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఈశాన్య హిమాలయాలు
4) వాయవ్య హిమాలయాలు

సమాధానాలు

1-2,	2-3,	3-3,	4-3,
5-2,	6-3,	7-3,	8-2,
9-3,	10-4,	11-3,	12-3,
13-2,	14-3,	15-3,	16-3,
17-4,	18-2,	19-3,	20-2,
21-3,	22-2,	23-4,	24-2,
25-3,	26-3,	27-1,	28-2,
29-3,	30-3,	31-3,	32-4.

ఇస్లావత్ గణేష్
నల్లగొండ
7032162116

Scholarship

Scholarship Name : Kotak Junior Scholarship Program 2025-26

Description: Under the CSR initiative on Education and Livelihood by Kotak Mahindra Group Companies, Kotak Education Foundation invites applications for the Kotak Junior Scholarship Program 2025–26 from Class 10 pass-out students of the Mumbai Metropolitan Region (MMR) who have secured admission in Class 11 for the academic year 2025–26.

Eligibility: Applicants should score overall 85% or above in their Class 10 Board Examination (SSC/CBSE/ ICSE) in 2025.
- They must have secured admission in Class 11 at junior colleges/schools for Arts, Commerce or Science streams in the Mumbai Metropolitan Region (MMR) for the academic year 2025-26.
- The annual family income of applicants must be INR 3,20,000 or below.
- Students' current residence should be within the Mumbai Metropolitan Region (MMR).
- Children of employees of Kotak Education Foundation and Buddy4Study are ineligible to apply for the Kotak Junior Scholarship.

Note: MMR regions include Mumbai Suburban & Mumbai City, Thane District-Thane, Kalyan, Dombivli, Ulhasnagar, Bhiwandi, Ambernath, Badla pur, Murbad, Shahapur, Vasai, Virar, Palghar, Raigad District -Panvel, Uran, Karjat, Khalapur, Pen, Alibag, Mira Bhayandar & Navi Mumbai Municipal Corporation Areas.

Prizes & Rewards: Scholarship of INR 3,500 per month during Class 11 and Class 12, totalling INR 73,500 for 21 months, along with mentorship support, academic assistance, career guidance, and exposure visits.

**Last Date to